రాగం : దర్బారీ కానడ (హిం)
తాళం :

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
సంగీతం : ఎం. చిత్తరంజన్
గానం : ఎం. చిత్తరంజన్

# 17. ఏలా యీ మధుమాసము

ప॥ ఏలా యీ మధుమాసము

ఇంకేదీ ప్రణయ విలాసము ॥ఏలా॥

చ॥1 నీ చూపులు వెన్నెలలై సాగక

నీ నవ్వులు వీణియలై మ్రోగక

మసక చీకటులు ముసిరిన నాకా

మల్లెపూల దరహాసము ॥ఏలా॥

చ॥2 కోరికలన్నీ కోరకమ్ములై

భావనలే శంపావల్లరులై

సురభిళించినా నీవు లేనిచో

శూన్యము హృదయాకాశము ॥ఏలా॥

చ॥3 అళులూ కలకోకిలలూ నాలో

తెలియరాని బాధల రగిలించెను

నీ కమ్మని పిలుపే విననోచని

నాకేదీ ఉల్లాసము ॥ఏలా॥